# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 34 | వరంగల్ | ఆదివారం, 12 అక్టోబర్ 2025 | పేజీలు : 02




ప్రస్తుతం ప్రజల నాలుకపై ఆమె పేరు నిత్యం ఆడుతుంది. ఆమె పేరు పలకని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. అంతగా దగ్గరయ్యారు మరి పాలకుర్తి ప్రజలకు. ఆమె ఎవరో కాదండోయ్ మనందరికీ పెద్ద మేడం అయిన జాన్సమ్మ అలియాస్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి. ఈమె ప్రయాణం అమెరికా నుంచి పాలకుర్తికి మారింది. గత రెండేళ్లుగా చర్లపాలెం కేరాఫ్ అడ్రస్ కాగ.. ప్రజల కోసమే నా ధ్యాస.. శ్వాసగా.. నిత్యం సేవ చేయడానికే అనుక్షణం పరితపిస్తుంది జాన్సమ్మ. ఇటీవల కాలంలో ఆమె సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పెద్ద బాధ్యతలో ఉన్నప్పటికీ.. పాలకుర్తి ప్రజలపై మమకారాన్ని చూపిస్తూ అందుబాటులో ఉంటున్నారు. నిత్యం ఎక్కడో ఒకచోట వెలుతూ.. పేదల కుటుంబంలో సభ్యురాలుగా మారిపోయారు ఝాన్సీ రెడ్డి. ప్రజలతో పాటు కార్యకర్తలకు సైతం వెన్నుదన్నుగా నిలుస్తున్నారు మన పెద్ద మేడం.. సో.. ఝాన్సీ రెడ్డి నాయకత్వంపై అధిష్టానం పెద్దలు కూడా ఆరా తీసి డీసీసీ పదవి అప్ప జెప్పే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

*- పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి*

# డీసీసీ రేసులో ఝాన్సమ్మ!

## రేసులో ఝాన్సీరెడ్డి ముందంజ

హనుమండ్ల ఝాన్సీరెడ్డి.. రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలందరికీ సుపరిచితురాలు. గత రెండేళ్లుగా ఆమె రాజకీయాల్లో రాణిస్తున్నారు. ప్రజలందరికీ సేవ చేస్తూ వారి వారి సమస్యలను పరిష్కరిస్తూ.. ప్రతి రోజు వెన్నుదనుగా నిలుస్తున్నారు. గ్రామస్ థాయి నాయకుల నుంచి అధిష్టానం పెద్దల వరకు ఆమెకు పరిచయాలు, మంచి పేరు ప్రఖ్యాతలు ఉండడంతో ఈసారి ఏకంగా జిల్లా డిసిసి పదవి గురించి అవకాశాలు మెండుగా ఉన్నాయి. అటు కార్యకర్తలు, జిల్లా స్థాయి నేతల నుంచి మద్దతు కూడా ఉంది. దీంతో ఆమెకు పదవి దక్కే ఛాన్స్ ఉందని పార్టీ శ్రేణులు గుసగుసలాడుతున్నాయి. అటు ఝాన్సీ రెడ్డి కూడా ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. గత రెండేళ్లుగా ఆమెతో పాటు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాలకుర్తిలో సేవా కార్యక్రమాలను నలుమూలలా విస్తరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ చేపడుతున్నారు. ముఖ్యంగా ఝాన్సీ రెడ్డి ఎవరికి ఏ ఆపద వచ్చినా క్షణాల్లో వాలిపోయి సాయం చేస్తున్నారు.

**చర్లపాలెంలో స్కిల్స్ డెవలప్మెంట్ కేంద్రం**

ఝాన్సీ రెడ్డి ప్రజా సేవతో పాటు యువతకు మరింత చేయూతనివ్వాలని అనుక్షణం ఆరాటపడుతుంటారు. ఆయా ఉద్దేశంతోనే సుమారు 100 ఎకరాల్లో స్కిల్స్ డెవలప్మెంట్ కేంద్రాన్ని స్థాపిస్తున్నారు. అక్కడ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించేలా, పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. నిర్మాణ పనులు కూడా సాగుతున్నాయి. హనుమండ్ల సేవలకు కేరాఫ్.. చెర్లపాలెం గా మారుతుంది. ఏకంగా హనుమండ్ల పేరుతో కాలనీ సైతం ఏర్పాటు చేశారు.

**ఝాన్సీ రెడ్డితో కార్యకర్తల్లో జీవం**

తొలిత ఝాన్సీ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశంతో పాలకుర్తిలో కాంగ్రెస్ కార్యకర్తలకు జీవం వచ్చింది. నిరుత్సాహానికి గురైన కార్యకర్తలను సైతం బయటికి వచ్చి కాంగ్రెస్ జెండాలు పట్టుకున్నారు. యశస్విని గెలుపు కోసం విరీవిగా శ్రమించారు. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఓడించారు. అంతటితో మొదలైన ప్రజా పాలన నిర్విరామంగా.. దిగ్విజయంగా కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో నియోజకవర్గంపై పట్టు సాధించి అభివృద్ధి చేస్తున్నారు. నియోజకవర్గం బాగుకు నిధుల వరద పారిస్తున్నారు. ముఖ్యంగా ఝాన్సీ రెడ్డి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా, రాష్ట్రం లోనే తనదైన శైలిలో ప్రజా పాలన చేస్తూ అధిష్టానానికి చేరువవుతున్నారు. ఆమెకు సోషల్ మీడియాలో ఫాలోయింగ్ కూడా విపరీతంగా ఉంటుంది.

- అన్ని వర్గాల మద్దతు..
- అధిష్టానం పెద్దలు కూడా..
- ప్రజల మనిషిగా ప్రత్యేక గుర్తింపు
- మొదలైన నామినేషన్ల హడావుడి
- నవంబర్‌లో అధ్యక్షుల తుది జాబితా





### వేములవాడ లడ్డూ ఘటనపై

## మంత్రి కొండా ఆరా!


**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బూజుపట్టిన లడ్డూ ఘటనపై దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఘటనపై సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. దేవాలయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగేలా తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.



### వీసీ సజ్జనార్‌ను కలిసిన

## నటుడు చిరంజీవి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్ గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ వీసీ సజ్జనార్‌ను ప్రముఖ నటుడు చిరంజీవి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనర్ కు చిరంజీవి ఫ్లవర్ బొకే అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని సమకాలీన అంశాలపై ఇరువురు కాసేపు ముచ్చటించారు.



# సీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రారంభం

- వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాన మోడీ
- తెలంగాణ నుంచి ఎంపికైన జిల్లాల్లో జనగామ

**పాలకుర్తి వాణి, జనగామ :** వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, రైతులకు సులభతర రుణాల కల్పన మొదలగు అంశాలతో రూపొందించిన... ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేసేందుకు ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ప్రారంభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని.. కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్, సీఈవో, సంఘ సభ్యులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, ఐకేపీ మహిళలు, అన్ని మండలాల నుంచి రైతులు వీక్షించారు.



# కల్లుగీత కార్మిక సంఘం ఎన్నిక

## మండల అధ్యక్షుడిగా మూల కిరణ్ గౌడ్

**పాలకుర్తి వాణి, నర్మెట :** కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రం వెంకటేశ్వర స్వామి గుడిలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల గౌడ సభ్యులందరూ కలిసి మండల అధ్యక్షునిగా మూల కిరణ్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడు గోపగోని యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాగోని సుదర్శన్ గౌడ్, ఉపాధ్యక్షుల బైరి యాదగిరిగౌడ్, బైరగొని మోహన్గౌడ్, కిష్టయ్య గౌడ్ , సోషల్ మీడియా కన్వీనర్ గోపాగోని రాకేష్ గౌడ్, ముఖ్య సలహాదారులు గోపగోని శ్రీధర్ గౌడ్, సతీష్ గౌడ్, స్వామి గౌడ్ కార్యదర్శులుగా బైరగోని యాదగిరి, గొల్లపల్లి వీరస్వామి, బైరగోని చంద్రమౌళి , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం నూతనక ఎన్నికైన మండల



అధ్యక్షుడు మూల కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఈ పదవిచ్చిన కార్మికుల అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను పాటిస్తూ కల్లుగీత కార్మికులకు ఎల్లవేళలా తోడుండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.



# బీఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా: పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ మండల అధ్యక్షుడు కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై చేసిన అసత్య ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు. బీసీలకు రాజ్యాధికారం అంశంలో బిఆర్ఎస్, బిజెపి వాళ్లకు చిత్తశుద్ధి లేదని, గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్ లో ఎలాగో విజయం సాధించలేమన్న భావనతో తమ ఆకసు వెళ్ళగక్కిన ఈ పార్టీలు అధికారం రాదనే కుట్ర పన్నుతున్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసిన ఇద్దరమ్మా రాజ్యంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బహుజనుల రాజ్యాధికారం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎలాగైతే ఇందిరమ్మ ఆలోచించారో, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ స్థానిక మంత్రివర్గ ప్రభుత్వ బీసీల పట్ల రాజ్యాధికారం కోసం 42%శాతం రిజర్వేషన్ తో స్థానిక ఎన్నికలకు వెళ్లడం ఖాయమన్నారు. పోగు శ్రీనివాస్, ఎండి మదార్, నలమాస రమేష్, పెనుగొండ రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 14న రాష్ట్ర బంద్

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం బీసీ రిజర్వేషన్లు ప్రభుత్వం ఇచ్చిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

# గాంధీభవన్ సమీక్షలో యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** ఖైరతాబాద్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా గాంధీ భవన్‌లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ సృజన్ అభియాన్ - తెలంగాణ కార్యక్రమానికి ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీ మల్లు రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు పాల్గొన్నారు. ఖైరతాబాద్ పీసీసీ అబ్జర్వర్‌గా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య పాత్ర పోషించారు. డిసిసి అధ్యక్ష బరికి ఎవరైనా పోటీ చేయొచ్చని, అభిప్రాయాలు తెలుసుకొని అధిష్టానానికి నివేదిక పంపిస్తామన్నారు.



# తుఫాన్ యూనియన్ అధ్యక్షుడిగా సారంగపాణి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి తుఫాన్ యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శనివారం ఎన్నికయింది. గౌరవ అధ్యక్షులుగా సుమన్ రావు, అధ్యక్షుడిగా మార్గం సారంగపాణి, ఉపాధ్యక్షులుగా బెల్లపురి యాకన్న, ప్రధాన కార్యదర్శిగా భూక్య మల్లేష్, సహాయ కార్యదర్శిగా పూజారి వెంకటేష్, కోశాధికారిగా గోనె రాజకుమార్, సలహా కమిటీ సభ్యులుగా నీరటి మధు, వెంకన్న, భాస్కర్, కొనుకటి సోమన్న, సైదులు, ఆకుల అశోక్, కొమ్ము యాకన్న, అంబటి సోమేశ్ ఎన్నికయ్యారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341